ఈవీఎంలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

కలెక్టర్ కృష్ణఆదిత్య

ములుగుటౌన్, జూలై 3 : ప్రతి ఈవీఎంను క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ ఎస్ కృష్ణ ఆదిత్య సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని ఈవీఎం గోదాంలో ఈవీఎంల మొదటి స్థాయిని తనిఖీ, ఈవీఎంలను భద్రపరిచే తీరును సోమవారం కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలోని ఈవీఎంల బ్యాలెట్ యూనిట్, కంట్రోలింగ్ యూనిట్, వీవీ ప్యాట్ యంత్రాల మొదటి దశను పరిశీలించారు. ఈవీఎంలు భద్రపర్చే గదిని, సమస్యలు తలెత్తిన ఈవీఎంలను వేరుగా భద్రపర్చే విధానాన్ని, భద్రత నిబంధనలు, బ్యార్ కేడీ విధానాలను పరిశీలించి పలు సూచనలు తెలియజేశారు. వాటి దశల్లోని ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ వైవీ గణేశ్, ఎన్నికల విభాగం డీటీలు అనిస్‌ఫాతిమా బేగం, మల్లేశ్వర్‌రావు, చైతన్య, మమత తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్ కృష్ణఆదిత్య

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

భూపాలపల్లి ఎస్పీ జే సురేందర్‌రెడ్డి

జయశంకర్ భూపాలపల్లి, జూలై 3 (నమస్తే తెలంగాణ) : ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని ఎస్పీ జే సురేందర్‌రెడ్డి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజాదివస్ కార్యక్రమం నిర్వహించగా వివిధ సమస్యలపై 17 మంది ఫిర్యాదులు ఇవ్వగా సంబంధిత పోలీస్‌స్టేషన్ల అధికారులతో ఎస్పీ మాట్లాడారు. విచారణ వేగంగా జరిపి బాధితులకు సత్వర న్యాయం చేయాలని ఆదేశించారు. భూ పంచాయితీలు, సివిల్ పంచాయితీలు సాధ్యమైనంత వరకు కోర్టులో పరిష్కరించుకోవాలని సూచించారు.

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ సురేందర్‌రెడ్డి

ప్రజావాణి వినతులు సత్వరమే పరిష్కరించాలి

ములుగుటౌన్, జూలై 3 : ప్రజావాణి వినతులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వైవీ గణేశ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన మాట్లాడారు. తిరస్కరించిన ప్రజావాణి వినతులకు అర్జీదారుడి నుంచి సరైన వివరణ ఇవ్వాలని అధికారులకు సూచించారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖ 30, రెండు పడకల మంజూరు కోసం 2, పింఛన్ కోసం 4, ఇతర శాఖలకు 24 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఏవో గౌస్ హైదర్, డీఎస్‌వో వెంకటరమణాచారి, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజ్‌కుమార్, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్ పాల్గొన్నారు.

వినతులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వైవీ గణేశ్

తాడిచర్ల మైన్‌ను తనిఖీ చేసిన ప్రొఫెసర్లు

మల్హార్, జూలై 3 : మండలంలోని తాడిచెర్ల జెన్కో ఆధ్వర్యంలో ఏఎమ్మార్ కంపెనీ ఓపెన్ కాస్ట్ బొగ్గు తవ్వకాలను సోమవారం ఐఐటీ ఖరగ్పూర్ నుంచి వచ్చిన ప్రొఫెసర్ల బృందం తనఖీ చేసింది. ప్రొఫెసర్ వసంత్‌కుమార్ పుష్టితో పాటు టీఎస్ జెన్కో జనరల్ మేనేజర్ పతంగి మోహన్, ఎస్‌సీ శ్రీనివాస్, జమీల్ మైన్‌లో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఇందులో భాగంగా మైన్ ఉన్న ప్లాంటేషన్, బండ్, సేటిలింగ్ పాండ్స్, ఈటీపీ, ఎస్‌టీపీ తదితర విభాగాలను తనఖీ చేసి అనంతరం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏఎంఆర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్, మైన్ ఆపరేషన్ ఇన్‌చార్జి చంద్రమౌళి, మేనేజర్ శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ సురేశ్, పిట్ ఇంజినీర్ కిషన్ పాల్గొన్నారు.

డీఈవోకు మధ్యాహ్న భోజన కార్మికుల వినతి

భూపాలపల్లి రూరల్, జూలై 3 : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డీఈవో ఎన్ రాంకుమార్‌కు మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు కొరిమి సుగుణ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోడిగుడ్ల పెండింగ్ బిల్లులు, మెనూ చార్జీలు వెంటనే చెల్లించాలని, పెంచిన గౌరవ వేతనంతో పాటుగా ఏరియర్ చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మేరుగు రమేశ్, జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్, కడారి భవాని, బుర్రి భానుమతి, సరస్వతి పాల్గొన్నారు.

విద్యార్థినులకు సికిల్ సెల్ స్క్రీనింగ్ పరీక్షలు

వెంకటాపూర్, జూలై 3 : సికిల్ సెల్ స్క్రీనింగ్‌ను సోమవారం వైద్యాకారులు ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లోని విద్యార్థులకు నిర్వహించారు. వెంకటాపూర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మెడబోయిన అశోక్ స్థానిక వైద్యాధికారి శ్రీకాంత్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ 18 ఏండ్ల లోపు ఎస్టీ పిల్లలకు సికిల్ సెల్ పరీక్షను వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు నిర్వహిస్తారన్నారు. మండల కేంద్రంతో పాటు పాలంపేట, నల్లగుంట, గ్రామాల్లోని 40 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ పరిక్షలు నిర్వహించగా అందరికి నెగటివ్ వచ్చిదని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ అనిత, డాక్టర్ చందన, సీహెచ్‌వో సదానందం, పీహెచ్‌ఎన్ శోభ, ఎల్‌టి కృష్ణ, హెచ్‌ఎలు జనగాం బాబురావు, పెండ్యాల సలేంద్రం, కోకిల శ్రీరంగం, టి, ప్రభాకర్, ఏఎన్‌ఎంలు అనురాధ, స్వప్న, స్వర్ణలత, కనకలక్ష్మి, ఆశా కార్యక్రర్తలు సరిత, సంధ్య, కవిత, ఇందిరా, మాధవి, సరోజన, సౌజన్య, లలిత పాల్గొన్నారు.

మంగపేటలో..

మంగపేట : చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో సోమవారం వైద్యురాలు యమున ఆధ్వర్యంలో రక్త పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ శైలజ, హెచ్‌వీ ముత్తమ్మ, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

ఏటూరునాగారంలో..

ఏటూరునాగారం : మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మెడికల్ ఆఫీసర్ సుమలత సికిల్ సెల్ ఎనిమియా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు మౌనిక, చాముండేశ్వరీ, సుచరిత, అనూష, సీహెచ్‌వో శారద, కమల, శ్రీను, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, ప్రధానోపాధ్యాయులు రేవతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహదేవపూర్‌లో..

మహదేవపూ : మండలంలోని పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం బొమ్మాపూర్, సూరారం, బెగ్లూర్, రాలపల్లికోట, ఎన్కపల్లి, ఎల్కేశ్వరం, బ్రాహ్మణపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్ధారణ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. 20 మందికి పరీక్షలు నిర్వహించగా ఇద్దరు విద్యార్థులకు సికిల్ సెల్ వాహకాలుగా ఉన్నట్లు గుర్తించినట్లు మెడికల్ ఆఫీసర్ మనోహర్‌రెడ్డి తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు జనటికల్ కౌన్సిలింగ్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ మాషూక్ అలీ, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ పాల్గొన్నారు.

టేకుమట్లలో..

టేకుమట్ల : మండలంలోని వెలిశాల ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం ఆధ్వర్యంలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలోని విద్యార్థులకు సోమవారం సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ ఆశాజ్యోతితో కలిసి జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి ప్రారంభించారు. 150 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఐలయ్య, ఎస్‌వో స్వప్న, ఆది రఘు, గందం సారయ్య, హెల్త్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, ఏఎన్‌ఎం భాగ్య, సనీత, రజిత, శాంత, కృష్ణవేణి పాల్గొన్నారు.

కాటారంలో..

కాటారం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 289 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు చేయగా అందరికి నెగెటివ్ వచ్చినట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి మౌనిక తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో తిరుపతి రెడ్డి, ఏఎన్‌ఎంలు, ఆశాకార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారంలో

మహాముత్తారం : మండలంలోని కనుకునూర్, యామన్‌పల్లి, పెగడపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు వైద్య సిబ్బంది సికిల్‌సెల్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 106 మందికి పరీక్షలు చేయగా అన్ని నెగిటివ్ వచ్చినట్లు వైద్యుడు సందీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రవీందర్, ఏఎన్‌ఎంలు భూలక్ష్మి, మంజూల, సుజాత పాల్గొన్నారు.

వెంకటాపూర్ : విద్యార్థులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఆలయాల్లో మంత్రి సత్యవతి పూజలు

ములుగురూరల్, జూలై 3 : ఆది దేవత గట్టమ్మ, సమీపంలోని సాయిబాబా మందిరాన్ని సోమవారం మంత్రి సత్యవతిరాథోడ్ సందర్శించి పూజలు చేశారు. మంత్రి వెంట జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, రెడ్‌కో చైర్మన్ సతీశ్‌రెడ్డి, మాజీ ఎంపీ అజ్మీరా సీతారాంనాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్‌నాయక్, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి, జడ్పీటీసీ సకినాల భవాని, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, జాకారం సర్పంచ్ దాసరి రమేశ్, ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షుడు విజయ్‌రామ్‌నాయక్ ఉన్నారు.

తపాలా శాఖలో ఆధార్ సేవలు

ములుగురూరల్, జూలై 3 : ములుగు జిల్లా కేంద్రంలోని తపాలా శాఖ ఆధ్వర్యంలో ఆధార్ సేవలు ప్రారంభించినట్లు ములుగు సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ సీహెచ్. రామ్మూర్తి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి పదేళ్లకు ఒకసారి ఆధార్ అప్‌డేట్ చేసుకోవడం తప్పనిసరి అన్నారు. తపాలా శాఖ ఆధాకర్ సెంటర్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నూతన ఆధార్ నమోదు ఉచితమని తెలిపారు.

ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

ములుగురూరల్, జూలై 3 : ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలల్లో ఒకటి నుంచి 5వ తరగతి ప్రవేశాల్లో బెల్ట్ అవైలబుల్ స్కూల్‌లో భాగంగా చేపట్టిన ప్రవేశాలకు జిల్లాలోని ఎస్సీ విద్యార్థులు ఈ నెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి లక్ష్మణ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యాలయం నుంచి దరఖాస్తులు పొంది అన్ని ధృవీకరణ పత్రాలు సమర్పించాలని సూచించారు.

స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు ఎంపికలు

వెంకటాపూర్, జూలై 3 : రాష్ట్రంలోని స్పోర్ట్స్ స్కూళ్లలో 4,5 తరగతుల్లో ప్రవేశాలకు ఎంపిక పోటీలు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నేడు, రేపు నిర్వహించనునట్లు మండల నోడల్ అధికారి టీ ప్రభాకర్ ఒక ప్రటకనలో తెలిపారు. విద్యార్థుల ఎంపిక మూడు స్థాయిల్లో ఉంటుందని మొదట మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉంటుందన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు స్టడీ, బర్త్, క్యాస్ట్ సర్టిఫికెట్స్, పది పాస్ ఫొటోలు, మూడు, నాలుగు తరగతులకు చెందిన పోగ్రెస్ రిపోర్టులు, ఆధార్ కార్డ్ వెంట తెలచ్చుకోవాలని తెలిపారు.

విధుల్లో చేరిన ఎస్సై కృష్ణప్రసాద్

ఏటూరునాగారం, జూలై 3 : ఏటూరునాగారం ఎస్సైగా కృష్ణ ప్రసాద్ సోమవారం విధుల్లో చేరారు. చిట్యాల ఎస్సైగా పనిచేస్తున్న ఆయనకు మే నెలలో ఏటూరునాగారం ఎస్సైగా పోస్టింగ్ ఇచ్చారు. కాగా, వారం రోజుల పాటు విధులు నిర్వర్తించిన మెడికల్ లీవ్‌పై వెళ్లారు. ఆయన స్థానంలో తాడ్వాయి ఎస్సైగా పనిచేస్తున్న శ్రావణ్‌కుమార్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. కాగా, సోమవారం సెలవు కాలం పూర్తి కావడంతో తిరిగి ఆయన విధుల్లో చేరారు.

మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక

గోవిందరావుపేట, జూలై 3 : మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో మండల స్థాయి క్రీడాకారుల ఎంపికను సోమవారం నిర్వహించారు. వివిధ గ్రామాల పాఠశాలలకు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈవో గొంది దివాకర్ మాట్లాడుతూ మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను ఈ నెల 9 నుంచి 15వ తేదీ వరకు ములుగులో జరిగే జిల్లా స్థాయి పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభకనబర్చిన వారిని రాష్ట్ర స్థాయి క్రీడలను ఎంపిక చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో క్రీడల అధికారి ఆదినారాయణ, పీడీలు సుధాకర్, కనకయ్య, కృష్ణ, పీఈటీలు దీప్తి, నరేశ్ పాల్గొన్నారు.

జీసీసీ ఉద్యోగుల సంఘం నాయకుడు వీరయ్య మృతి

ఏటూరునాగారం, జూలై 3 : గిరిజన సహకార సంస్థ ఉద్యోగుల సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రిటైర్డు జీసీసీ గోదాం ఇన్‌చార్జి వీరం వీరయ్య(61)సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. మండల కేంద్రానికి చెందిన వీరయ్య ఎంతో కాలంగా జీసీసీలో సేల్స్‌మెన్, గోదాం ఇన్‌చార్జ్‌గా పనిచేశారు. కొద్ది రోజులుగా అనార్యోగానికి గురైన వీరయ్యను కుటుంబ సభ్యులు వరంగల్‌లోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స అందిస్తున్నారు. కాగా, సోమవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు ఆయన సోదరుడు నర్సయ్య తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

భూపాలపల్లి రూరల్, జూలై 3: భూపాలపల్లి మండలంలోని కొంపెల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం హెచ్ఎం జీ పైడప్ప నాయుడు అధ్యక్షతన క్రీడై వరంగల్ వారి ఆర్థిక సాయంతో బ్యాగులు, షూస్, టై బెల్టులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్రీడై వరంగల్ మాజీ చైర్మన్ చందుపట్ల సత్యనారాయణరెడ్డి, కొంపెల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమరేందర్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్, ఉపాధ్యాయులు శ్రీవిద్య, రమేశ్, హైమావతి పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్యసమావేశం

చిట్యాల, జూలై 3 : మండల సర్వసభ్య సమాశం నేడు ఎంపీపీ దావు వినోదా వీరారెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రామయ్య సోమవారం ప్రకటనలో తెలిపారు. ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు. అలాగే అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో సమావేశానికి రావాలన్నారు.